నగరంలో కేఎంసీ కమిషనర్ పర్యటన

ఖమ్మం, జులై 11: కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌తో కలిసి జంతువుల జనన నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. 'రోజుకి ఎన్ని కుక్కలకు సర్జరీ చేస్తున్నారు? ఎన్ని కుక్కలను తీసుకొస్తున్నారు? కుక్కలను ఎలా పట్టుకుంటున్నారు? ఎవరు పట్టుకుంటున్నారు?' అనే వివరాల గురించి అక్కడి వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. కుక్కలకు సర్జరీ చేసిన తరువాత వాటిని ఏం చేస్తున్నారనే విషయంపై ఆరా తీశారు. అనంతరం ఎఫ్ఎస్‌టీసీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'రోజూ ఎన్ని ట్యాంకర్లు వస్తాయి? హాజరు పట్టికను నిర్వహిస్తున్నారా? లేదా?' అనే అంశాలను పరిశీలించారు. ఆ తరువాత అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లారు. 'ఎంతమంది పిల్లలు ఉన్నారు? పిల్లలకి ఏమేమి ఆహార పదార్థాలు అందిస్తున్నారు? అనే విషయాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని ఇబ్బందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

'ఎస్‌బీఐటీ'కి అటానమస్ గుర్తింపు

అటానమస్ హోదా వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 11: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు జేఎన్‌టీయూ అనుమతితో ప్రతిష్ఠాత్మక అటానమస్ స్టేటస్‌ను భారత ప్రభుత్వ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గురువారం ప్రకటించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఖమ్మంలోని తమ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆ వివరాలు వెల్లడించారు. రానున్న పదేళ్ల (2034) వరకు ఈ అటానమస్ హోదా తమ కళాశాలకు వర్తిస్తుందన్నారు. తమ కళాశాలకు అటానమస్, న్యాక్ ఏ ప్లస్ హోదాలు రావడం గర్వకారణమని అన్నారు. కేవలం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని కళాశాలలకు మాత్రమే దక్కే ఈ హోదా ఇప్పుడు ఖమ్మంలోని తమ కళాశాలకు మాత్రమే దక్కిందని తెలిపారు. ఈ అటానమస్ హోదా వల్ల హెచ్‌సీఎల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి మల్టీనేషనల్ కంపెనీలు ప్లేస్‌మెంట్లు నిర్వహిస్తాయని, విదేశీ విద్యలో ప్రవేశాల్లో మెరుగైన అవకాశాలు కలుగుతాయని వివరించారు. సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన దాచాపురం ఎత్తిపోతల పథకం
దెబ్బతిన్న పైపులైన్లు, పనిచేయని మోటర్లు
సాగునీరందకపోవడంతో ఆయకట్టు రైతుల అవస్థలు
పట్టించుకోని అధికార యంత్రాంగం

సారూ..'లిఫ్ట్' ఇవ్వరూ..!

శిథిలావస్థకు చేరిన పైపులు, గది, తరచూ మరమ్మతులకు గురవుతున్న మోటర్లు

వైరారూరల్, జూలై 11 : సుమారు 400 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం శిథిలావస్థకు చేరింది. 33 ఏళ్ల క్రితం నిర్మించిన లిఫ్ట్ కావడంతో తరచూ సిమెంటు పైపులైన్లు లీకేజీ కావడం, 30 హెచ్‌పీ మోటర్లు కాలిపోవడంతో ఆయకట్టు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోవాలని, వాటికి మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు. వైరా మండలం దాచాపురం గ్రామానికి చెందిన సుమారు 150 మంది రైతులు.. మారుతి పంపింగ్ స్కీం ద్వారా సుమారు 33 ఏళ్ల క్రితం 1.2 కిలోమీటర్ల మేర పైపులైన్ వేసుకొని వైరా నదికి అనుసంధానంగా లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి నుంచి ఇది 400 ఎకరాల ఆయకట్టు భూమికి సాగునీరందిస్తోంది. అయితే పథకాన్ని ప్రారంభించి 33 ఏళ్లు కావడంతో తరచూ మోటర్లు కాలిపోతున్నాయని, పైపులైన్లు లీకేజీ కావడంతో నీరంతా వృథాగా పోతోందని రైతులు వాపోతున్నారు. సిమెంటు పైపులు కావడంతో దెబ్బతిని నీటి సరఫరా సక్రమంగా కాకపోవడంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయి. ఏటా చందాలు వేసుకొని మోటర్లు మరమ్మతు చేయించుకోవాల్సి వస్తున్నదని, దీనిపై పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొత్త మోటర్లతోపాటు పైపులైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాక లిఫ్ట్ ఇరిగేషన్ కోసం నిర్మించిన షెడ్డు కూడా ఏళ్ల నాటిది కావడంతో శిథిలావస్థకు చేరింది. దీనిని కూడా మరమ్మతు చేయించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. కొత్త మోటర్లు, పైపులైన్లు ఏర్పాటు చేస్తే ఆయకట్టు మరింతగా పెరిగే అవకాశం ఉన్నదని రైతులు చెబుతున్నారు.

ఖమ్మంలో ఎన్‌జీసీ కవితలు, పోస్టర్ పోటీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 11: ప్రపంచ పర్యావరణ వేడుకల్లో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ (ఎన్‌జీసీ) సంస్థ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలోని జిల్లా సైన్స్ మ్యూజియం ఆవరణలో జిల్లా స్థాయి కవితలు, పోస్టర్ తయారీ పోటీలను గురువారం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో సోమశేఖరశర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు పర్యావరణం పట్ల సరైన దృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. డీసీఈబీ సెక్రటరీ నారాయణ, ఇనుముల వెంకటేశ్వర్లు, దుస్సా జగదీశ్వర్, ఊటుకూరు శ్రీనివాస్, మొహమ్మద్ షఫీ, గాజుల భారతి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ ఎంతో ముఖ్యం

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి

ఖమ్మం సిటీ, జూలై 11: ప్రస్తుత సమాజంలో జనాభా నియంత్రణ ఎంతో ముఖ్యమని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ మాలతి పేర్కొన్నారు. చిన్న కుటుంబమే చింతలు లేని కుటుంబమని అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులు, పారమెడికల్ సిబ్బందితో తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సరైన సమయంలో గర్భధారణ, గర్భాల మధ్య అంతరం వంటివి తల్లీబిడ్డలకు క్షేమదాయకమని అన్నారు. దానిని అనుసరించి సరైన వయసులో వివాహాలు జరిపించాలని, పిల్లల మధ్య కనీసం మూడేళ్ల వ్యత్యాసం ఉండాలని సూచించారు. అప్పుడే తల్లీబిడ్డలు క్షేమంగా ఉంటారని వివరించారు. ఈ సమాచారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, డీపీహెచ్ఎన్‌వో విమల, ఏవో డాక్టర్ మోత్యా, స్టాటిస్టికల్ అధికారి వేణుమాధవ్, అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

ఎర్రుపాలెం, జూలై 11: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సాకేత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శశిపూర్ణ, ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి, పుష్పలత, కాంతమ్మ, రాణి, కే.వెంకటేశ్వరరావు, అశోక్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తిరుమలాయపాలెం, జూలై 11: మండలంలోని అజ్మీరతండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు.. అజ్మీరాతండలో తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ. వీరయ్య ఆధ్వర్యంలో ఇళ్లలో సోదాలు నిర్వహించారు. బోడ రామ ఇంట్లో నిల్వ ఉంచిన 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం బస్తాలను స్వాధీనపర్చుకున్నారు. మండలంలోని పిండిప్రోలుకు చెందిన వ్యాపారి ప్రజల వద్ద నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా తరలించేందుకు నిల్వ ఉంచినట్లు అధికారులు తెలిపారు. పంచనామా నిర్వహించి పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు.

రుణమాఫీ అమలు చేయాలి

తిరుమలాయపాలెం, జూలై 11: రైతుల రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్) ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మకొమటి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పిండిప్రోలులో గురువారం జరిగిన పార్టీ మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈసీసీఈపై అంగన్‌వాడీలకు శిక్షణ

వేంసూరు, జూలై 11: అంగన్‌వాడీ టీచర్లకు ఎర్లీచైల్డ్ హుడ్‌అండ్ కమ్యూనికేషన్(ఈసీసీఈ)పై మూడు రోజులు శిక్షణా కార్యక్రమాలను స్థానిక రైతువేదికలో నిర్వహిస్తామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవానీ తెలిపారు. గురువారం రైతువేదికలో జరిగిన ఈసీసీఈ శిక్షణలో భవానీ మాట్లాడుతూ.. దీని ముఖ్య ఉద్దేశ్యం 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు బడి అంటే భయం లేకుండా చేసే కార్యక్రమంలో భాగంగా ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మొదటి విడతలో భాగంగా 35 మంది టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణా తరగతులు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కమల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

వేంసూరు, జూలై 11: వేంసూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను హెచ్ఎం సీహెచ్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ, టీ రత్నరుసిలారాణి, ఎం ముత్యాలు, కే గౌరీ కుమార్‌ను శాలువాలు కప్పి, మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులు, సహకార కేంద్రాల తనిఖీ

వేంసూరు, జూలై 11: మండలంలోని వెంకటాపురం, కందుకూరు, మర్లపాడు గ్రామాల్లో ఎరువుల షాపులు, సహకార కేంద్రాలను గురువారం మండల వ్యవసాయాధికారి రామ్మోహన్ తనిఖీ చేశారు. వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని, రైతులకు అవసరమైన ఎరువులు యూరియా, డీఏపీ, కాంప్లెక్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మా విరిడి

కూసుమంచి, జూలై 11: మిర్చి రైతులు తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మా విరిడిని వాడాలని మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. మండలంలోని కేశ్వాపురంలో ఇంటూరి సురేశ్ వ్యవసాయ క్షేత్రంలో మిర్చి వేస్తున్న రైతుకు ట్రైకోడెర్మా విరిడి వాడకంపై డెమో ఇచ్చారు. ఎకరానికి 90 కేజీల పశువుల ఎరువు రెండు కేజీల ట్రైకోడెర్మా విరిడి, 5 కేజీల వేప పిండి కలిపి 10 రోజులు మాగబెట్టి ఆఖరి దుక్కిలో చల్లడం వల్ల మిరపలో వచ్చే వేరుకుళ్లు ఇతర తెగుళ్లను నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఏఈవో వంశీ, రవీందర్ పాల్గొన్నారు.

భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

బోనకల్లు, జూలై 11: మండలంలోని రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం సీపీఐ మండల కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, జూలై 11: వరంగల్ క్రాస్‌రోడ్‌లోని సబ్‌స్టేషన్ మద్దులపల్లి, తల్లంపాడు ఫీడర్లలో మెయింటనెన్స్ కారణంగా తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నెకల్లు, తల్లంపాడు పంచాయతీల పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ ఏఈ క్రాంతి సిన్హా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సత్తుపల్లి, జూలై 11: సత్తుపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్, రాజీవ్‌రోడ్డు, న్యూకొమ్మేపల్లికాలనీ, రాజీవ్‌రోడ్డు, ఆర్‌కే హాస్పిటల్, గుడిపాడురోడ్డు, వెంగళరావునగర్‌లో శుక్రవారం ఉదయం 8.30 నుంచి 11.30 వరకు విద్యుత్ నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఏఈ శరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

వైరా రిజర్వాయర్‌కు సీతారామ నీళ్లు ఇవ్వాలి

వైరాటౌన్, జూలై 11: సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాల్వ తిమ్మారావుపేట రాజలింగాల మధ్యలో వైరా రిజర్వాయర్‌కు వచ్చే ఏరుకు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌కు మళ్లించేందుకు డైరెక్ట్‌గా అనుసంధానం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రిజర్వాయర్ నిర్మాణ రూపశిల్పి మీర్ అలి నవాజ్ జంగ్ బహుదూర్ జయంతి సందర్భంగా తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డు ఉద్యోగులు

పెనుబల్లి, జూలై 11: రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ గంటా ప్రతాప్‌కు గురువారం రిటైర్డ్ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పథకం ప్రారంభించినప్పటికీ నేటికీ అమలు కాలేదన్నారు. మొదటి పే రివిజన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా ఉద్యోగ పెన్షనర్ల సంఘాలన్నీ తమ మూల వేతనం నుంచి నగదు రహిత వైద్య చికిత్స నిమిత్తం 1 శాతం సొమ్ము మినహాయించేందుకు అంగీకరిస్తూ ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. మెడికల్ బిల్లులు నెలల తరబడి వివిధ కార్యాలయాలల్లో కాలయాపన జరుగుతుందన్నారు.

వైరాటౌన్, జూలై 11: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వైరా మండల శాఖ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

సత్తుపల్లి, జూలై 11: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ యోగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. చెంచురెడ్డి, సాంబశివారెడ్డి, కేశవరెడ్డి, భగ్రుద్దీన్, సుబ్బారావు, ప్రకాశ్‌రావు, కమల కుమారి, మా ధవరెడ్డి, మల్లికార్జున రావు, కృష్ణ య్య, వెంకటరత్నం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, జూలై 11: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం రిటైర్డు పెన్షన్‌దారులు తహసీల్దార్ ఎం.ఉషాశారదకు వినతి పత్రం అందజేశారు. రిటైర్డు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

కవితా రచన పోటీల్లో హాసిని ప్రతిభ

ఎర్రుపాలెం, జూలై 11: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా విద్యాశాఖ, నేషనల్ గ్రీన్‌కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'భూమి పునరుద్ధరణ' అనే అంశంపై జరిగిన కవితా రచన పోటీల్లో మండల పరిధిలోని మీనవోలు గ్రామంలోని శ్రీభాస్కర మెమోరియల్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎర్రంశెట్టి హాసిని జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించింది. ఈ సందర్భంగా హాసినిని డీఈవో ఏటూరి సోమశేఖరశర్మ, ఎన్‌జీసీ కాంపిటీషన్స్ కన్వీనర్ జగదీష్, పాఠశాల కరస్పాండెంట్ భట్లపెనుమర్తి సూర్యనారాయణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పీ.కాటయ్య అభినందించారు.

సీఏ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన మహేష్

ఎర్రుపాలెం, జూలై 11: మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన అంకసాల ఉమామహేష్ గురువారం విడుదలైన సీఏ ఫైనల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా ఉమామహేష్‌ను ఎర్రుపాలెం ఎస్‌జేకేఎం కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

విశ్రాంతి ఉద్యోగి జగన్మోహన్‌రావు మృతి

సత్తుపల్లి, జూలై 11: వ్యవసాయ శాఖలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగి కే జగన్మోహన్‌రావు గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జగన్మోహన్‌రావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో చెంచురెడ్డి కేశవరెడ్డి, భద్రుద్దీన్, సుబ్బారావు, వెంకటరత్నం, తదితరులు ఉన్నారు.

పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ

నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 11: ఖమ్మం ఇందిరా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయురాలు జ్యోతికుమారి తమ ట్రస్ట్ సభ్యులను కోరగా వారు వారు ముందు కొచ్చి విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ బాధ్యులు వీరభద్రరావు, నాగేశ్వరరావు, అర్జునరావు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అంజనీకుమారి, ఉమాదేవి, శ్యాం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన

ఖమ్మంలో ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

ఖమ్మం, జూలై 11: హైదరాబాద్ ఓయూలో జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తూ ఖమ్మంలో స్థానిక జర్నలిస్టులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. సంఘాలకు అతీతంగా తరలివచ్చిన జర్నలిస్టులు జడ్పీ హాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడి చేసిన సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తమ ప్రజాపాలన అంటూ పాలకులు ఓ వైపు చెబుతుంటే పోలీసులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనంతరం సీపీ సునీల్‌దత్‌కు వినతిపత్రం సమర్పించారు. వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన 'కొత్వాల'

ఖమ్మం వ్యవసాయం, జూలై 11: మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా ఇటీవల ఎంపికైన ఉమ్మడి జిల్లా డీసీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్.. ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత ఐడీవోసీలో కలెక్టర్‌ను కలిసిన కొత్వాల.. కలెక్టర్‌కు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ కూడా కొత్వాలను శాలువాతో సత్కరించారు. డీసీవో ఖుర్షిద్, డీసీఎంస్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభం

ఖమ్మం, జూలై 11: ఖమ్మం గాంధీచౌక్‌లో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆషాఢ శుద్ధ పౌర్ణమి నుంచి వేడుకలను ప్రారంభించి పదకొండు రోజులపాటు వీటిని నిర్వహించనున్నట్లు వరప్రధాత షిర్డీ సాయి మందిర్ కమిటీ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా బాబాకు వివిధ రకాల పూజలు చేశారు. 11 రోజులపాటు వివిధ అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఉంటాయని వివరించారు. కమిటీ బాధ్యులు అర్వపల్లి నిరంజన్, కురువెళ్ల వెంకట జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్లు అందజేత

కొణిజర్ల, జూలై 11: మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు ఖమ్మం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్లు గురువారం అందజేశారు. మాదినేని నర్సింహారావు, చావా రాజేశ్వరి, సూరంపల్లి అంజనాదేవి, వనమా శైలజ, బోజడ్ల మాధవి, కే.భాగ్యలక్ష్మి, లక్కినేని శ్రీలత, షేక్ రంజాన్, కటారి శ్రీనివాసరావు, ఎండీ ఇస్మాయిల్, కేవీఎల్ నర్సింహారావు, గురవయ్య, ఎన్ శ్రీనివాస్, భావ్‌సాన్, జీ వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి రాంబాబు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

వైరాటౌన్, జూలై 11: వైరా బస్టాండ్ ఆవరణలో చందు మొబైల్ షాపు ఎదురుగా బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి పడిపోగా వైరా బస్‌స్టేషన్ కంట్రోలర్ తేజావత్ నాగేశ్వరరావు 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. కంట్రోలర్ తేజావత్ నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్సై ఏవీకే భాగ్యరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వయస్సు 30 నుంచి 35 సంవత్సరాలు వరకు ఉంటుందని, నలుపు రంగు కలిగి బ్లూ నిక్కర్ ధరించి హిందీ మాట్లాడేవాడని తెలిసింది.

అనారోగ్యంతో గౌసియా బేగం మృతి

సంతాపం వ్యక్తం చేసిన ఎంపీ రఘురాంరెడ్డి

ఖమ్మం రూరల్, జూలై 11: మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో ఉంటున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కేకే ఇన్ ఫ్రా అధినేత, నన్నేసాహెబ్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ఖలీల్ బ్రదర్స్ తల్లి గౌసియా బేగం ఆనారోగ్యంతో గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సైతం ఫోన్ ద్వారా పరామర్శించారు. బెల్లం వేణుగోపాల్, దండి సురేష్, చెరుకుపల్లి భాస్కర్, దండి రంగారావు, వెంపటి సురేందర్, అంజలి, భవానీరెడ్డి, పవన్‌కుమార్, రఘువీర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేష్, మౌలానా నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

కోనోకార్పస్ చెట్లు తొలగింపు

వైరాటౌన్, జూలై 11: పట్టణంలోని డివైడర్‌లలో ఉన్న కోనో కార్పస్ చెట్లను ప్రజా ఫిర్యాదు మేరకు ప్రజా ఆరోగ్య దృష్ట్యా ప్రజలకు హానికరంగా, ప్రమాదంగా ఉన్న చెట్లను గురువారం తొలగించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ కమిషనర్ చింతా వేణు, శానిటరి ఇన్స్పెక్టర్ సైదులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బతండాలో సురక్షిత వాటర్‌ప్లాంట్

కారేపల్లి, జూలై 11: తోటకూర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా సురక్షిత మంచినీటి అందించడంలో భాగంగా దుబ్బతండా గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న వాటర్‌ప్లాంట్ ప్రారంభానికి సిద్ధమైందని తోటకూర ఫౌండేషన్ చైర్మన్ తోటకూర పిచ్చయ్య తెలిపారు. తోటకూర సత్యకుమారి, మత్రు, కోటేశ్వరరావు, శ్రీరాములు, గుగులోతు బాలాజీ పాల్గొన్నారు.

బాలికోన్నత పాఠశాలకు వితరణ

సత్తుపల్లి, జూలై 11: కల్లూరులోని బాలికోన్నత పాఠశాలకు తోపుడుబండి ఫౌండేషన్ అధినేత సాధిక్‌అలీ పాఠశాల అభివృద్ధి కోసం రూ.5 లక్షలను ప్రకటించారు. గురువారం ఉపాధ్యాయుల వీ